## చార్మినార్ భాగ్యలక్ష్మీ మందిరంలో కేంద్ర హోంమంత్రి పూజలు



చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న మందిరం ట్రస్టీ చైర్మన్ శశికళ, చిత్రంలో కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి, హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డాక్టర్ మాధవి లత (ఇన్‌సెట్‌లో అమ్మవారికి హారతి ఇస్తున్న హోంమంత్రి అమిత్‌షా)

చార్మినార్, మార్చి 12 ప్రభాతవార్త : కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం సాయంత్రం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని సందర్శించారు. మందిరం కమిటి ట్రస్టీ శశికళ ఆలయ మర్యాదలతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిలకు స్వాగతం పలికారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారి చిత్ర పటాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు మంది రం తరుపున ప్రధానం చేశారు. అనంతరం ఎల్‌బిస్టేడియంలో జరగనున్న విజయసంకల్ప సమ్మేళనంలో పాల్గొనటానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మిగతా సిటీ 3వ పేజీలో



# హైదరాబాద్ వార్త

అనుమానాస్పద స్థితిలో ల్యాబ్ టెక్నిషియన్ మృతి 2లో
నకిలీ పోలీసు అవతారమెత్తి..

# ఎంసీలు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ల మాయాజాలం

తక్కువ పన్ను వేస్తామంటూ బేరాలు

## స్వీయ మదింపులో రూ. కోట్లల్లో అవినీతి మేత



కూకట్‌పల్లి జోన్ ప్రతినిధి, మార్చి 12, ప్రభాతవార్త: కూకట్‌పల్లి 23, 24 సర్కిళ్ళల్లో స్వీయ మదింపు (ఆస్తిపన్ను అసెస్‌మెంట్)లో భారీగా రూ. కోట్లల్లో అవకతవకలు, అక్రమాలు యధేచ్ఛగా జరుగుతున్నాయి. స్వీయ మదింపులో కొందరు సహాయ మున్సిపల్ (ఎంఎంసీ) కమీషనర్లతో పాటు ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు, బిల్ కలెక్టర్ల జిమ్మిక్కులు, గోల్‌మాల్ చేస్తూ రూ. కోట్లల్లో గ్రేటర్ ఆదాయానికి గండికొడుతూ జేబులు నింపుకుంటున్నారు. ఆస్తిపన్ను మదింపులో అనేక అవకతవకలకు పాల్పడి సర్కిల్ 23లో ఓఎంసీ, ఇద్దరు ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు ఆదే విధంగా సర్కిల్ 24లో ఓఎంసి కొందరు ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు కోట్లమేర అక్రమంగా సంపా దించారని, వీరి అక్రమాలు, అక్రమ సంపాదన గురించి ఆస్తిపన్ను అక్రమ మదింపుపై ఉన్నతాధి కారులకు తెలిసినా పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. స్వీయ మదింపులో రూ. కట్ల అవినీతి దందా జోరుగా, హుషారుగా సాగుతోంది. స్వీయ మదింపు విధానాన్ని కొందరు అవినీతి అధికారులు రూ. కోట్ల వసూళ్ళకు కల్పతరువుగా మార్చుకున్నారు. ఇంటి ఓనర్లతో స్వీయ మదింపు వల్ల ఎక్కు వ పన్ను పడుతుందని, మామూళ్ళ ఇస్తే అతి తక్కువ పన్ను విధించి, ఇంటి నెంబర్ ఇస్తామని బెదిరించి ఇళ్ళ యజమానులతో బేరాలకు దిగి అందిన మేర దండుకుంటున్నారు. రోజుల తరబడి స్వీయ మదింపు దరఖాస్తులు ఆమోదానికి నోచుకోకపోవడంతో కొందరు యజమానులు బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు నియమించుకున్న వ్యక్తులు, బ్రోకర్ల ద్వారా సహాయ మున్సిపల్ కమిషనర్లను ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లను ఆశ్రయిస్తున్నారు. వారు పన్ను తగ్గేలా చేస్తామంటూ రూ. లక్షల్లో వసూలు చేస్తున్నారు. ఆస్తిపన్ను స్వీయ మదింపులో గోల్‌మాల్ జరుగుతోంది. కొందరు సహాయ మున్సిపల్ కమీషనర్‌తో పాటు ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు బహుళంతస్తులు, కమర్షియల్ నిర్మాణాలకు అడ దారిలో ఆస్తిపన్ను విధిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రాజుల సొమ్ము రాళ్ళపాలు అన్న చందంగా జిహెచ్ఎంసి ఖజానాకు చేరాల్సిన ఆదాయం కొందరు అవినీతి అధికారుల జేబుల్లోకి వెళ్తుంది. ఆస్తిపన్ను స్వీయ మదింపుతో పాటు వసూళ్ళలో సవాలక్ష లోపాలు ఉన్నాయి. వాణిజ్య అవసరాలకు వాడుతున్న వాటిని నివాసాలుగా చూపించడం నాలుగైదు పోర్షన్లు ఉంటే రెండు, మూడు అంతస్తులుగానే చూపుతూ కొందరు అధికారులు భారీగా జేబులు నింపుకుంటున్నారు. కొందరు ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు, బిల్ కలెక్టర్లు వసూలు రాజాలుగా మారి వారు జేబులు నింపుకోవడమే కాకుండా ఉన్నతాధికారుల జేబులు కూడా నింపుతున్నారు. గ్రేటర్ కమీషనర్ గ్రేటర్ ఆదాయ పెంపుకు చర్యలు తీసుకోవాలని ఓవైపు చేబుతుంటే మరోవైపు అవినీతి అధికారులు మాత్రం తమ స్వార్థ ప్రయోజనాలకే పరిమితమై గ్రేటర్ ఆదాయాన్ని కొల్లకొట్టడమే ధ్యేయంగా పనిచేస్తుండడం విస్మయానికి గురిచేస్తుంది.

**ఎంసీలు, టిఐలకు రూ.కోట్లల్లో అక్రమాస్తులు**

అక్రమాలు, అక్రమ వసూళ్ళతో కొందరు సహాయ మున్సిపల్ (ఎంసీ) కమీషనర్లతో పాటు ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు, బిల్ కలెక్టర్లు రూ.కోట్ల మేర అక్రమాస్తులు సంపాదించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అడ్డదారిలో సంపాదించిన వీరికి నగరంతోపాటు శివారుల్లో పలు జిల్లాల్లో అక్రమాస్తులు ఉన్నట్లు తెలిసింది. బంధువులతో పాటు వీరి కుటుంబ సభ్యుల పేరిట ఆస్తులను కొనుగోలు చేసినట్లు తెలిసింది. 23, 24 జంట సర్కిళ్ళలో వ్యక్తిగత నిర్మాణాలు మరోవైపు బహుళం తస్తులు, కమర్షియల్ భవనాలు పెద్దఎత్తున వెలుస్తు న్నప్పటికీ అదే రీతిలో ఆస్తిపన్ను రావాల్సి ఉండగా ఆస్తిపన్ను విభాగంలోని అవినీతి అధికారులు సరైన పన్నులు విధించకుండా గోల్‌మాల్ చేస్తూ అందిన మేర దండుకుంటూన్నారు. జిహెచ్ఎంసికి రావల్సిన కోట్లాది రూపాయలను కొందరు అక్రమార్కులు తమ జేబుల్లో వేసుకుంటూ జిహెచ్ఎంసిని దివాళా తీయిస్తున్నారు.

భవనాల్లో ట్యాక్స్ పరిధిలోకి రాకుండా ఉన్న భవనాలతో పాటు భారీ విస్తీర్ణంలోని భవనాలు అతి తక్కువ ఆస్తిపన్ను చెల్లిస్తున్నవి కూడా పెద్దఎత్తున ఉన్నాయి. దీని కారణంగా గ్రేటర్ ఆదాయానికి భారీగా గండిపడుతుంది. ఓవైపు భవన యజమానులతో పాటు మరోవైపు ఏఎంసీలు, ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు, బిల్ కలెక్టర్లు కుమ్మక్కవడంతో జిహెచ్ఎంసి రూ. కోట్ల మేర ఆదాయాన్ని కోల్పోతుంది. జంట సర్కిళ్ళలో విధులు నిర్వహిస్తోన్న కొందరు ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లతో పాటు బిల్ కలెక్టర్లు ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుని తమ అవినీతి దందా కొనసాగిస్తున్నారు. వీరు వార్డు కార్యాలయాలు, మీసేవా, పౌరసేవా కేంద్రాల వద్ద తిష్టవేస్తూ అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారు. మీసేవా కేంద్రాలు, పౌరసేవా కేంద్రాలకు వచ్చే ఆస్తిపన్ను సంబంధిత దరఖాస్తుల్లోని వివరాలు సేకరించి నేరుగా యజమానులకు ఫోన్ చేస్తున్నారు. ఏవేవో పత్రాలు అవసరమని చెప్పి సరైన పత్రాలు లేకుండా పనులు కావని చెప్పి తమను కలవాలని చెప్పి అందినంత దండుకుంటున్నారు.

# జంకులేకుండా జంక్ ఫుడ్డు



## జిహ్వాచాపల్యంతో మానలేకపోతున్న ఆహార ప్రియులు

## బీపీ, షుగర్ వంటి జబ్బులబారిన పడతామని తెలిసినా..





- 68శాతం నుంచి 84 శాతానికి పెరిగిన ప్రీ-ప్యాకేజ్డ్ ప్రాసెస్ ఫుడ్స్
- ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం
- అధిక బరువు, ఊబకాయాలకు దారితీయడం
- పిల్లల నుంచి పెద్దల వరకు ఇదే ఆహారం

జంక్‌ఫుడ్ తినడం ఆరోగ్యకరం కాదని తెలిసినా ప్రీ-ప్యాకేజ్ ప్రాసెస్డ్ ఫుడ్ వైపు మొగ్గుచూపుతున్నారు. పెరుగుతున్న ప్యాకేజ్డ్ పాలు, కూల్‌డ్రింక్స్, కేక్‌లు, ఐస్‌క్రీంల వాడకం, విస్తృత మార్కెటింగ్, ప్రచారంతో వినియోగదారులను ఆకర్షిస్తున్న సంస్థలు అధికంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో జంక్‌ఫుడ్ వినియోగం కట్టడి చేసేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించింది. ఫ్రంట్ ఆఫ్ ప్యాక్ న్యూట్రిషనల్ లేబుల్స్ పాలసీ రూపకల్పన దిశగా చర్యలు చేపట్టింది. మరోవైపు ప్రాసెస్డ్ ఫుడ్ తయారీ సంస్థలు వినియోగదారుల దృష్టిని ఆకర్షించేందుకు ఉధృతంగా మార్కెటింగ్, వినూత్న ప్రచారం చేపడుతుండటమే 'ప్రీ-ప్యాకేజ్డ్ ప్రాసెస్డ్ ఫుడ్' ప్రజలకు చేరువయ్యేందుకు కారణమవుతోందని చెబుతున్నారు.

హైదరాబాద్, మార్చి 12 ప్రభాతవార్త: భారత ఆహార పదార్థాల మార్కెట్ ముఖ్యంగా ప్రీ-ప్యాకేజ్డ్ ప్రాసెస్ ఫుడ్స్ మార్కెట్ 68శాతం నుంచి 84 శాతానికి పెరిగినట్లు గతంలో నిర్వహించిన పలు అధ్యయనాలు వెల్లడించాయి. అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్‌గా ముద్రపడిన వాటిలో అధికశాతం కొవ్వు, చక్కెర, ఉప్పు, శాచ్యురేటెడ్ ఫ్యాట్స్, ట్రాన్స్ ఫ్యాట్స్, అధిక కాలరీలుంటాయి. తరచూ ఈ తరహా ఆహారాలను తీసుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపడం తోపాటు అధిక బరువు, ఊబకాయాలకు దారితీస్తున్నాయి. ఉదయాన్నే పాలు, బ్రెడ్, బిస్కెట్లు...సాయంత్రం కాసిన్ని చిప్స్, చిక్లెట్లు, కేకులు, పేస్ట్రీలు...రాత్రికి వేడివేడిగా ఇన్‌స్టంట్ నూడుల్స్, ఆపై కూల్‌డ్రింక్స్ లేదా ఐస్‌క్రీమ్‌లు.. ఏమిటి ఆహార చిట్టా అనుకుంటున్నారా? నేటి ఆధునిక జీవనశైలిలో ప్రజల ఆహార అలవాట్లలో వచ్చిన మార్పు కారణంగా పెల్లల నుంచి పట్టణాల వరకు, పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతిరోజు చాలా మంది ఆహారంగా తీసుకుంటున్న ప్రీ-ప్యాకేజ్డ్, ప్రాసెస్డ్ ఫుడ్స్ ఇవి. దీన్నే ఎక్కువ రోజుల పాటు నిల్వ ఉండేందుకు వీలుగా పారిశ్రామిక స్థాయిలో కొన్ని కృత్రిమ పదార్థాలతో శుద్ధి చేసి తయారు చేసిన ఆహార పదార్థాలన్నమాట. ఇలాంటి ఆహార పదార్థాలను తినడం వల్ల అధికబరువు, ఊబయాం, బీపీ, షుగర్ వంటటి జబ్బులబారిన పడతామని తెలిసినా ప్రజలు జిహ్వాచాపల్యం కొద్ది వాటి వాడకాన్ని మానలేకపోతున్నారని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రాసెస్డ్ ఫుడ్ వాడకంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కేంద్రం ప్రీ-ప్యాకేజ్డ్ ప్రాసెస్డ్ ఫుడ్స్ క్రమబద్ధీకరణ, వాటి గ్రేడింగ్స్, ఉపయోగాల గురించిన విధాన రూపకల్పనకు కసరత్తు చేస్తోంది. ఫుడ్‌సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎస్ఎస్ఏఐ) వివిధ సింబల్స్ ఆధారంగా ఫ్రంట్ ఆఫ్ ప్యాక్ న్యూట్రిషనల్ లేబులింగ్‌ను అమలు చేయాలని యోచిస్తోంది. ఏ ప్రాసెస్డ్ ఆహారం ఎంతమేరకు ఆరోగ్యకరమో ప్యాకెట్లపై స్టార్ రేటింగ్స్ ద్వారా తెలిసేలా కేంద్రం చర్యలు చేపట్టనుంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషన్ సంయుక్తంగా ప్యాకేజ్డ్ ఫుడ్స్ వాడకపై ఓ అధ్యయనం చేపట్టింది. 10 నుంచి 60 ఏళ్ళలోపు వారిని రెండు వర్గాలుగా విభజించి ఢిల్లీ, కోల్‌కతా, పూణే, హైదరాబాద్, జోర్హాట్‌లలో 3,231 మందిపై సర్వే నిర్వహించాయి. ఆహారం, సంస్థల విశ్వసనీయత, పోషకాల శాతం, స్టార్‌రేటింగ్స్, వార్నింగ్ లేబుల్స్ వంటి అంశాల గురించి పలు ప్రశ్నలు అడిగాయి. అనేక ఆసక్తికరమైన అంశాలు వెల్లడయ్యాయి. అవి ఏమిటంటే, ఎక్స్‌పైరీ డేట్‌పై అధికంగా ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రజలు ఎక్కువగా ప్రాసెస్డ్ ఫుడ్ ప్యాకెట్లపై వాటి ఉత్పత్తి, ఎక్స్‌పైరీ తేదీల వివరాలనే పరిశీలిస్తున్నారు. క్యాలరీలు, కొవ్వుపదార్థాలు, శాచ్యురేటెడ్ ఫ్యాట్స్, కార్బోహైడ్రేట్లు, చక్కెర, ప్రోటీన్లు, ఉప్పు, కొలెస్ట్రాల్ వంటివి చెక్ చేయడం తక్కువే. ఐఎస్ఐ, అగ్‌మార్క్, ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ వంటి పరిశీలన కూడా అంతంతే. ప్యాకేజ్ ఆహారపదార్థాల్లో వినియోగదారులు ఎక్కువగా పాలు 61.4శాతం (రోజువారీ) వాడుతున్నారు. బిస్కెట్స్ 11.6శాతం (రోజువారీ) బ్రెడ్ 7.2 శాతం (రోజువారీ), చిప్స్ 6.9శాతం(రోజువారి), చాక్లెట్లు 5.1(రోజువారీ) తింటున్నారు. అలాగే ఇన్‌స్టంట్ నూడుల్స్ 50.6శాతం (వారానికి), కేక్‌లు 41.8శాతం(వారానికి), ఏరేటెడ్ డ్రింక్స్ 38.5 శాతం(వారానికి), ఐస్‌క్రీమ్ 38.2శాతం(వారానికి) ఐస్‌క్రీమ్ 37.2శాతం(వారానికి), చాక్లెట్లు 36.4(వారానికి) లాగిస్తున్నారు. వినియోగదారుల్లో బ్రాండ్ పేరును చూసి 65.2శాతం మంది ఖరీదు చేస్తుండగా వెజ్, నాన్‌వెజ్ సింబల్స్ చూసే వారు 46శాతం, పరిమాణం చూసే వారు 31.8శాతం, ఆరోగ్యకారకాలు(హెల్త్ క్లయిమ్స్) చూసికొనేవారు 30.1శాతం మంది ఉంటున్నారు. మరోవైపు జంక్‌ఫుడ్ సేవించడం వల్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిన లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా వయోజనుల్లో 39శాతం మంది అధిక బరువుతో, 13శాతం మంది ఊబకాయంతో బాధపడుతున్నారు.

# ఎర్రకుంటలోనే మ్యాప్స్ నిర్మాణాలు

## కుంట ఆక్రమణలపై బిజెపి రాజీలేని పోరాటంపై సర్వత్రా హర్షం

**రెవెన్యూ, ఇరిగేషన్ జాయింట్ సర్వేలో నిర్ధారణ**
**ఉన్నతాధికారులకు నివేదించనున్న అధికారులు**
**రెండు రోజుల్లో హద్దుల ఏర్పాటు**



ఎర్రకుంట ఎఫ్‌టిఎల్‌లో కొనసాగుతున్న భారీ నిర్మాణాలు

దుండిగల్, మార్చి 12 ప్రభాతవార్త: అధికారుల ధనదాహానికి ఎర్రకుంట రియల్ చెరలో చిక్కుకుంది. కుంటను కనుమరుగు చేసేందుకు పక్కాప్రణాళిక రూపొందించారు. వివిధ విభాగాల అధికారులు సంపూర్ణంగా సహకరించి మ్యాప్స్ నిర్మాణ సంస్థకు అనుమతులు ఇచ్చేశారు. అంతే క్షణాల్లో పనులు మొదలు పెట్ట యుద్ధప్రాతిపదికన కొనసాగించేస్తున్నారు. ఆక్రమార్గాన కుంటను కబలించేందుకు చేస్తున్న యత్నాలకు భాజాపా రాజీలేని పోరాటంతో చెక్ పడినట్లే. బాచుపల్లి పరిధి సర్వేనంబర్ 134లో 3.04 ఎకరాల్లో ప్రభుత్వ స్థలంలో ఎర్రకుంట ఉంది. పక్కన ఉన్న సర్వేనంబర్ 49లో తమ స్థలం ఉందుంటూ రెవిన్యూ స్కెచ్ పొందిన మ్యాప్స్ నిర్మాణ సంస్థ హెచ్ఎండిఏ నుండి అనుమతులు పొందింది. అనుమతులు రాగానే వాయువేగంతో భారీ బహుళ అంతస్థుల నిర్మాణాలను కొనసాగిస్తూ కోర్టు నుండి నాట్ టూ ఇంటర్ ఫియర్ తెచ్చుకున్నారు. కుంట పక్కన నిర్మాణాలు చేపడుతున్న సంస్థ ఇరిగేషన్ ఎన్‌వోసి లేకపోవడం, హెచ్ఎండిఏ ఫీల్డ్ విజిట్ తప్పుల తడకగా ఉండడంతో అధికారుల ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన భాజాపా నాయకులు ఆకుల సతీష్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కుంట ఆక్రమణపై స్పందించిన కలెక్టర్ గౌతమ్ తక్షణమే జాయింట్ సర్వే చేయాల్సిందిగా ఆదేశించారు. దీంతో మంగళవారం మేడ్చల్ డిఐ గంగాధర్, సర్వేయర్ సదానందం, ఇరిగేషన్ డీఇఇ శ్రీనివాస్, ఆర్ఐ కవిత, వర్క్‌ఇన్‌స్పెక్టర్ సునీల్ దాదాపు నాలుగు గంటలకు పైగా శ్రమించి రెవిన్యూ మ్యాప్‌లోని సర్వేనంబర్ల ఆధారంగా లాంగ్‌ట్యూడ్, ల్యాటిట్యూడ్ పాయింట్స్‌ను నిర్ధారించారు. వాటితో ఇరిగేషన్ టోపోషీట్‌లోని సర్వేనంబర్ల ఆధారంగా లాంగ్‌ట్యూడ్, ల్యాటిట్యూడ్ పాయింట్స్‌ను సరిచూశారు. ఇలా మొత్తం సర్వేనంబర్ 134 (ఎర్రకుంట) నాలుగు పక్కల లెవల్స్‌ను సుమారు నాలుగు గంటల పాటు శ్రమించి సర్వేచేసిన అధికారులు మ్యాప్స్ చేపట్టిన నిర్మాణాలు నాలుగు నిర్మాణాలు 90శాతం ఎఫ్‌టిఎల్‌లోకి, 10శాతం బఫర్‌లోకి వస్తాయని ప్రాథమికంగా నిర్ధారించారు.



సర్వే చేస్తున్న అధికారులు

**తహసీల్దార్.. చాల హుషార్..** బాచుపల్లి తహసీల్దార్ చాల హుషార్ అనే చెప్పవచ్చు. మ్యాప్స్ నిర్మాణ సంస్థకు తనవంతు సహకారం సంపూర్ణంగా అందజేశారు అనడానికి ఎటువంటి సందేహం లేదని జాయింట్ సర్వేలో తేటతెల్లం అయింది. ఎలాంటి ఎన్‌వోసిలు లేకుండా మ్యాప్స్ సంస్థ నిర్మాణ అనుమతులు తెచ్చుకుందని తెలిసి మ్యాప్స్ నిర్మించే స్థలం సర్వేనంబర్ 134 (ఎర్రకుంట) పరిధిలోని రాదని స్కెచ్‌మ్యాప్ జారీ చేశారు. ఇలా మ్యాప్స్ సంస్థకు ఆక్రమణలకు అన్ని విభాగాల అధికారులు మనీమంత్రంతో మంత్రముగ్దులై సహకరించినట్లు స్పష్టం అవుతుంది.

**రెండు రోజుల్లో ఎఫ్‌టిఎల్ హద్దురాళ్ళ ఏర్పాటు..** ఎర్రకుంట ఆక్రమణలపై కలెక్టర్ గౌతమ్ ఆదేశానుసారం మంగళవారం జాయింట్ సర్వే చేశారు. సుమారు నాలుగు గంటలపాటు జరిగిన సర్వేలో లాంగ్‌ట్యూడ్, ల్యాటిట్యూడ్‌లను పరిశీలించిన అధికారులు మ్యాప్స్ సంస్థ చేపట్టిన నిర్మాణాలు ఎర్రకుంటలోకి వస్తాయని గుర్తించారు. జాయింట్ సర్వే రిపోర్టును డిఐ గంగాధర్ జిల్లా కలెక్టర్‌కు నివేదించనున్నారు. రెండు, మూడు రోజుల్లో హద్దురాళ్ళు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. కుంట పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న కలెక్టర్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**దారి తప్పిన హెచ్ఎండిఏ ఫీల్డ్ విజిట్...** ఎర్రకుంటను కాలగర్భంతో కలిపేందుకు మ్యాప్స్ నిర్మాణ మిగతా సిటీ 3వ పేజీలో





ధర్నాలో మాట్లాడుతున్న తోల్ తిరుమనవళవన్

## ఈవిఎంలను రద్దు చేయాలి, దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

సైఫాబాద్, మార్చి 12 ప్రభాతవార్త: రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడటానికి తక్షణమే ఈవిఎంలను రద్దు చేసి బ్యాలెట్ పేపరు పద్దతిలో ఎన్నికలు జరపాలని విసికె పార్టీ జాతీయ అధ్యక్షుడు డా.తోల్ తిరుమనవళవన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆనేక మంది ధర్నా చేపట్టిన సందర్భంగా ఆమన మాట్లాడారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం కేంద్రంలోని బిజెపి పాలనలో ప్రమాదంలో పడిందని, బిజెపి ఈవిఎంలను దుర్వినియోగం చేస్తున్నదని ఆరోపించారు. కనీసం వివి ప్యాట్లను వంద శాతం లెక్కించాలని, దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న సిఎఎను రద్దు చేయాలని బిజెపిని ఓడించడానికి తెలంగాణ రాష్ట్రంలో విసికె పార్టీ పోటీ స్తుందని ఆయన తెలిపారు.

## జైనుల సామాజిక సేవలు అభినందనీయం

**కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు సోమశంకర్**



బొల్లారం కంటోన్మెంట్ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బ్రిగేడియార్ సోమశంకర్, సీఈఓ మధుకర్ నాయక్‌లు

కంటోన్మెంట్, మార్చి 12 ప్రభాతవార్త: రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు జైన్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియార్ సోమశంకర్ తెలిపారు. జైన్ సంస్థ సహకారంతో బొల్లారంలోని సర్దార్ వల్లబాయ్ పటేల్ ఆస్పత్రిలో జైన సమాజం తమ సొంత నిధులతో మిగతా సిటీ 3వ పేజీలో

## రాష్ట్రపతి పర్యటనకు పగడ్బందీ ఏర్పాట్లు

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



రాష్ట్రపతి భవన్ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త: భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఈనెల 15,16 తేదీల్లో హైదరాబాద్‌లో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లును పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వివిధ అధికారులకు సూచించారు. ఈమేరకు మంగళవారం రాష్ట్రపతి నిలయంలోని వివిధశాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 15న రాష్ట్రపతి హైదరాబాద్‌కు చేరుకుని కన్హాశాంతి వనం, సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయాన్ని సందర్శిస్తారని తెలిపారు. అలాగే 16న ఉదయం 12గంటలవరకు రాష్ట్రపతి నిలయంలోనే ఉంటారని కావున ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా ప్రోటోకాల్ ప్రకారం పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అదేశించారు. ఈసందర్భంగా ప్రాంగణమంతా కలియతిరిగి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసమావేశంలో కంటోన్మెంట్ బోర్డు సిఈవో ఈఈ , అర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్‌రావు, డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి, ఏసిపి రామలింగరాజు పాల్గొన్నారు.

## హుస్సేన్ సాగర్ అలలపై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షో

**సంజీవయ్య పార్క్‌లో లైట్ అండ్ షోను ప్రజలకు అంకితం చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు**



బేగంపేట మార్చి 12,ప్రభాతవార్త : హైదరాబాద్ భారతదేశంలోని అత్యుత్తమ పర్యాటక ప్రాంతాల్లో ఒకటని, అందుకే భాగ్యనగరాన్ని చూడటానికి వచ్చే పర్యాటకులకు అపూర్వమైన అనుభూతిని అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో నగర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు చేపట్టామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగానే సంజీవయ్య పార్కులో లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షో ను మంగళవారం సాయంత్రం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర పర్యాటక శాఖ సెంట్రల్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ స్కీములో భాగంగా 50కోట్లతో ఈ షోను ఏర్పాటు చేసుకున్నామన్నారు. బ్రాడ్ కాస్టింగ్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఈ ప్రాజెక్టును ఆకర్షనీయంగా రూపొందించిందన్నారు. తెలంగాణా నుంచి మొదలైన కోహినూర్ కథ భిన్న సంస్కృతులు, వివిధ ఖండాలను దాటి చేసి ప్రయాణాన్ని వాటర్ స్క్రీన్ పై రంగు రంగుల లేజర్ వెలుతురులో వివరిస్తుందన్నారు. ఈ కథను రాజ్యసభ ఎంపీ సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో ప్రముఖ రచయిత ఎస్ ఎస్ కంచి రాశారన్నారు. ప్రముఖ నేపథ్య గాయని(ప్లే బ్యాక్ సింగర్) సునీత గాత్రాన్ని అందించగా ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతనం శ్రీనివాస్ సంగీతాన్ని అందించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో అక్కడి చారిత్రక ప్రాధాన్యతను వివరిస్తూ సౌండ్ అండ్ లైట్‌షోస్ ఏర్పాటు చేసారు. చెరువు అలలపై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షో ఏర్పాటు చేయడం దేశ చరిత్రలోనే ఇది మొదటి సారి.

# ఎల్బీనగర్‌లో లంచవతారాలు

## ఏడాదిలో మూడుసార్లు ఏసీబీ దాడులు - గతంలో పట్టుబడ్డ మారని వైనం

## లంచం తీసుకొని పట్టుపడ్డ టాక్స్ ఇన్‌స్పెక్టర్ - జిహెచ్‌ఎంసి ఖజానాకు గండి

**ఎల్.బి.నగర్, మార్చి 12 ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి కార్యాలయంలో లంచావతారాలు ఏసీబీకి ఎన్నిసార్లు పట్టుబడ్డ బుద్ధి మాత్రం మారడం లేదు. గత మూడు నెలల క్రితం టౌన్‌ప్లానింగ్ అధికారి, చైన్‌మ్యాన్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ విషయం మరవకముందే సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో టాక్స్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ ఏసీబీ వలలో చిక్కుకున్నాడు. ఏడాదిలో ముగ్గురు నలుగురు అధికారులు ఏసీబీకి చిక్కడం పరిపాటిగా మారిందంటే ఏ మేరకు అధికారులు, సిబ్బంది చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారో బట్టబయలవుతోంది. ఎల్బీనగర్, హాయత్‌నగర్, సరూర్‌నగర్ మూడు సర్కిళ్ల పరిధిలో అధికారులు, సిబ్బంది చేతివాటాన్ని ప్రదర్శించడం నిత్య కృత్యం కావడంతో ఏసీబీ అధికారులకు పట్టు పడడం పరిపాటిగా మారింది. గతంలో కూడా ఏసీబీ అధికారులకు చిక్కిన కొంతమంది టౌన్‌ప్లానింగ్ అధికారులు రెవెన్యూ విభాగానికి చెందిన అధికారుల సిబ్బంది తిరిగి నేడు విధులు నిర్వహిస్తున్నారు. ఏసీబీకి చిక్కిన కొంతకాలం వేరే ప్రాంతంలో విధులు నిర్వహించి తిరిగి ఇక్కడికే వచ్చి వారి చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. మూడు సర్కిల్‌పరిధిలో పెద్దఎత్తున అవినీతి బాగోతం కొనసాగుతున్న జిహెచ్ ఎంసి ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం పలు విమర్శలకు దారితీస్తోంది. ముఖ్యంగా సరూర్‌నగర్, హాయత్‌నగర్, ఎల్బీనగర్ సర్కిల్ల పరిధిలో టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బంది తమ జేబులు నింపుకుంటూ జిహెచ్‌ఎంసి ఖజానాకు గండి కొడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు సిబ్బంది చేతివాటం కారణంగా జిహెచ్‌ఎంసి కోట్లాది రూపాయల ఆదాయాన్ని కోల్పోతున్న ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్‌ఎంసి అధికారులు అవినీతి అధికారులపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలి : మాధవిలత



సమావేశంలో ప్రసంగిస్తున్న మాధవిలత, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, మార్చి 12 ప్రభాతవార్త :** మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొంపెల్ల మాధవిలత, మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మిలు పేర్కొన్నారు. మూసారాంబాగ్ డివిజన్ శాలివాహననగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఎంతో శక్తివంతులని, స్త్రీ శక్తితో సమస్యలు పరిష్కారమవతూయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహ్మా, సభ్యులు కమలాకర్, యాదయ్య, డాక్టర్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన : మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్



పాఠశాలలో మాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విద్యార్థులు

**మలక్‌పేట, మార్చి 12 ప్రభాతవార్త :** విద్యార్థి దశనుండే అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మూసారాంబాగ్ శాలివాహనగర్‌నగర్‌లోని కృష్ణవేణి పాఠశాలలో శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాక్‌పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్తులు ఎంపిలుగా మారి పలు సమస్యలగురించి అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ప్రజాస్వామ్యపాలన, నిరుపేదలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడంవల్ల అన్ని విషయాలు తెలుస్తాయన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతోపాటు ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రియాంకసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాస్థలి సాహెబ్‌నగర్ పెద్దమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు



పూజలలో పాల్గొన్న ఛైర్మన్ తదితరులు

**వనస్థలిపురం, మార్చి 12 ప్రభాతవార్త :** వనస్థలిపురం దుర్గాస్థలి సాహెబ్‌నగర్ లోని శ్రీ పెద్ద తల్లి ఆలయ నవమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారంతో ఘనంగా ముగిసాయి. గత రెండు రోజులుగా వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఛైర్మన్ బుద్దోలు సదానంద్‌గౌడ్, సభ్యులు కొత్త సహదేవ్‌గౌడ్, కొత్తరవీందర్‌గౌడ్, అశోక్ సింగ్, ఎడ్ల మోహన్‌రెడ్డి, కొత్త శ్రీరాములుగౌడ్, రఘువీరాచారి, పద్మశ్రీ, సత్యనారాయణలతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకాపా వార్షికోత్సవ వేడుకలు



వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న జగదీశ్వర్‌గుప్తా తదితరులు

**నేరెడ్‌మెట్, మార్చి 12 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పద్నాలుగు వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వైకాపా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తడక జగదీశ్వర్‌గుప్తా ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రంగుల మన జెండాను పేదోడి భవిష్యత్తు మార్చడానికి తన గుండెగా మార్చుకున్న నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం రామకృష్ణాపురంలో పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం అన్నదానం, చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు సుంకర రమేషు, ఎం.వెంకట్‌రావు, ప్రసాద్‌రావు, రామలింగారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, పి డేనియల్, విజయ్ రాజులతోపాటు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు : నియోజకవర్గ ఇంఛార్జి ఎంపిఆర్



సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, రజితరెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 12 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు పార్టీ నేతలు పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పార్టీ ఇంచార్జి ఎం.పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. నియోజవర్గంలో జంక్షన్ల అభివృద్ధికి నిధులు కేటాయించారని, ప్రధాన రహదారిలో నీటి నిల్వల సమస్య పరిష్కారం కోసం రూ.2.30 కోట్ల నిధుల కేటాయించినట్లు తెలిపారు. ప్రధాన రహదారిపై సబ్ స్టేషన్, నల్ల చెరువు వద్ద వరద నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని సిఎం దృష్టికి తీసుకుని వచ్చినట్లు తెలిపారు.ఆదిత్య ఆసుపత్రి వద్ద పనులకు రూ.1.50 కోట్లు, సబ్ స్టేషన్ వద్ద రూ.80లక్షల నిధులుతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.త్వరలోనే అన్ని ప్రాంతాలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి, టిపిసిసి ప్రతినిధి తౌఫిక్, ఎస్సీసెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ, డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, సీనియర్ నేతలు సి.రఘుపతిరెడ్డి, బజారు జగన్నాథ్‌గౌడ్, తవిడబోయిన గిరిబాబు, అమరేశ్వరి, రఫీక్, విజయ్, దేవిరెడ్డి, ఆగంరెడ్డి, నాగరాజు, జలీల్‌పాషా, భాస్కర్‌రెడ్డి, సల్ల ప్రభాకర్‌రెడ్డి, మంద మురళీకృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, గొరిగె మహేష్, జ్యోతి, గీత, రమ,శోభ తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుంది : జి. రాధాకృష్ణ



విద్యార్థుల నమూనాలను పరిశీలిస్తున్న రాధాకృష్ణ

**హయత్‌నగర్, మార్చి 12 ప్రభాతవార్త:** వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని, నూతన ఆవిష్కరణలతో విద్యార్థులు దేశాభివృద్ధికి పాటుపడాలని శాంతినికేతన్ విద్యాసంస్థల ఛైర్మన్ జి.రాధాకృష్ణ అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి లెక్చరర్స్ కాలనీలోని శాంతినికేతన్ టాలెంట్ హైస్కూల్‌లో నిర్వహించిన విద్యావైజ్ఞానిక ప్రదర్శన (ఆవిష్కార్)ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకను వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలతో పరిశోధనల వైపు పయనించాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ వారిని ఉన్నత శిఖరాలవైపు నడిపించాలన్నారు. ఈ దిశలో శాంతినికేతన్ యాజమాన్యం నిరంతరం కృషిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన నీటిపారుదల, సోలార్ ఫెన్సింగ్, మెట్రోరైలు, గ్రీన్‌సిటీ నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ ఝాన్సీ, సాహితి, డీన్ ఫణిశ్రీ ప్రంభంజనీ, వైస్ ప్రిన్సిపల్ ఉపేందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : పున్న



చీరలు పంపిణీ చేస్తున్న పున్న నిర్మలగణేష్‌నేత

**ఎల్.బి.నగర్, మార్చి 12 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆర్కేపురం డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ అభ్యర్థి పున్న నిర్మలగణేష్‌నేత పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నా గణేష్‌నేత ఆధ్వర్యంలో పున్న నిర్మల గణేష్ మంగళవారం జిహెచ్‌ఎంసి పారిశుద్ధ కార్మికులకు చీరలను, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సేవా కార్యక్రమాలు చేస్తున్న నిర్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి మధుసూదన్‌రావు, తలాటి రమేష్‌నేత, నల్లంకి ధనరాజ్ గౌడ్, జెల్లా జగన్నాథం, గడ్డం లక్ష్మీనారాయణ, దుర్గాప్రసాద్, మహేందర్, సాయి, బండి గోపాలరావు, రమేష్, దొర్నాల చంద్రమౌళి, సందీప్, రేణుక, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులకు నిధులు విడుదల ఇవ్వండి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



కమిషనర్ రోనాల్డ్ రాస్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్, మార్చి 12 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ మేరకు జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రాస్‌ను కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయిజెన్ శేఖర్,మహేష్‌గౌడ్ తదితరులతో కలిసి కమిషనర్‌ను కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను నిధులు మంజూరు చేయాలని, అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని విన్నవించారు. దీనిపై గ్రేటర్ కమిషన్ సానుకూలంగా స్పందిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## నిరుద్యోగులతో చెలగాటం ఆడొద్దు : రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



అశోక్‌కు మద్దతు తెలుపుతున్న ఆర్. కృష్ణయ్య, ప్రవీణ్‌కుమార్

**ఎల్.బి.నగర్, మార్చి 12 ప్రభాతవార్త:** నిరుద్యోగులతో ప్రభుత్వం చెలగాటం ఆడవద్దని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. జీవో 46 తొలగించాలని దిల్‌షుక్‌నగర్‌లోని తన నివాసంలో దీక్ష చేపట్టిన అశోక్‌కు ఆర్.కృష్ణయ్యతో పాటు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ మంగళవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఉద్యోగ హక్కుల కోసం ఆందోళన చేస్తున్న నిరుద్యోగుల గొంతు నొక్కితే సహించేది లేదని హెచ్చరించారు. గ్రూప్ వన్, టూ, త్రీ, డిఎస్సి, పెట్, ఆర్ట్, క్రాఫ్ట్ పోస్టులు పెంచాలని, టెట్ నిర్వహించాలని, ఉద్యోగుల భర్తీ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టే విధంగా వ్యవహరించడం సరైంది కాదని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు మద్దతుగా నిలుస్తామని, నిరుద్యోగ హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామన్నారు.

## మల్లాపూర్ ఎక్స్‌రోడ్డు నుంచి మల్లాపూర్ ఇండస్ట్రీ వరకు రోడ్డు వెడల్పు కోసం వినతి

**నాచారం, మార్చి 12 ప్రభాతవార్త :** మల్లాపూర్ ఎక్స్‌రోడ్డు నుంచి మల్లాపూర్ ఇండస్ట్రీవరకు రోడ్డు వెడల్పు చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి జీహెచ్‌ఎంసీ కమీషనర్ రోనాల్డ్ రాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన రోడ్డు వెడల్పు చేపట్టాలని వారు కమీషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

## మల్కాజిగిరి డిప్యూటీ తహసిల్దారుగా అనిత

**నేరెడ్‌మెట్, మార్చి 12 ప్రభాతవార్త :** మల్కాజిగిరి మండల నూతన డిప్యూటీ తహసీల్దార్ గా చిందం అనిత మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ చిందం అనిత మాట్లాడుతూ ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## రెడ్డి కార్పొరేషన్ ప్రకటించడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు: బద్దూరి

**ఎల్.బి.నగర్, మార్చి 12 ప్రభాతవార్త:** గత శాసనసభలో ఇచ్చినఎన్నికల హామీలో భాగంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి రెడ్డి సంఘం రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం చైతన్యపురి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెడ్డి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించడాన్ని తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్రంలోని అన్ని శాఖల మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి కార్పొరేషన్ ప్రకటించడం వల్ల హర్షం వ్యక్తం చేస్తూ లక్ష మందితో భారీ బహిరంగ సభను త్వరలో ఏర్పాటు చేస్తామని బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

## మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

**ఉప్పల్, మార్చి 12 ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా, సామాజికంగా రాణించాలని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ టివి కాలనీలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలంతా సంఘటితంగా ఉండాలని, మహిళల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందని తెలిపారు. రెడ్డి సమాఖ్య ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ చైర్మన్‌ను అరెస్ట్ చేయాలని ధర్నా

**ఉప్పల్, మార్చి 12 ప్రభాతవార్త :** సిపిఎం ఉప్పల్ సర్కిల్ కమిటి ఆధ్వర్యంలో రామంతాపూర్ గణేష్‌నగర్ ఎస్‌బిఐ బ్రాంచీ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఎం నేతలు వినోద, ఎర్రం శ్రీనివాస్, జె.వెంకన్న,ఎం.డి.గౌస్, భీష్మాచారి, ఆర్.కుమారస్వామి, విజయ్ కుమార్, పెద్ద స్వామి, టి.రమేష్, విశాల్, ఆటో యూనియన్ నాయకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎలక్ట్రోరల్ బ్లాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును దిక్కరించి ఎస్‌బిఐ చైర్మన్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల బాండ్లలో పెద్ద అవినీతి బాగోతం దాగి ఉందని, ఎన్నికల బాండ్ల వివరాలు వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

## రెడ్డి, కాపు స్మశానవాటిక పనులు పరిశీలన

**ఉప్పల్, మార్చి 12 ప్రభాతవార్త :** ఉప్పల్‌లో రెడ్డి, మున్నూరు కాపు స్మశానవాటిక పునః నిర్మాణ పనులను మంగళవారం స్మశానవాటిక కమిటి సభ్యులు పర్యవేక్షించారు. కమిటి సభ్యులు దుబ్బ నరసింహారెడ్డి, మేకల మధుసూధన్ రెడ్డి, మేకల హనుమంతరెడ్డి, గోనె అర్జున్‌రెడ్డి, శామీర్‌పేట ధర్మారెడ్డి, గోనె ప్రభాకర్‌రెడ్డి, మందముల అంజిరెడ్డి, మేకల కృష్ణారెడ్డి, మేకల వెంకట్‌రెడ్డి, నాయబు వెంకటేష్, సుక్క చందర్, ఉల్పరాజు, నర్సింగ్ తదితరుల ఆధ్వర్యంలో స్మశానవాటికలో చేపట్టిన పనులను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శిధిలావస్థలో ఉన్న రెడ్డి, కాపు స్మశానవాటికలో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే అధునాతన హంగులతో తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్మశానవాటిక కమిటి నేతలు పాల్గొన్నారు.

## వాజ్‌పేయినగర్ రైల్వే ఆర్‌యుబికి మోక్షం : ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

### రైల్వే, రోడ్డు భవనాల శాఖ అధికారులతో పరిశీలన



అధికారులతో కలిసి లేఅవుట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

**నేరెడ్‌మెట్, మార్చి 12 ప్రభాతవార్త :** ఎన్నో సంవత్సరాల నిరీక్షణ మల్కాజిగిరి సర్కిల్ వాజ్‌పేయినగర్ రైల్వే ట్రాక్ వల్ల ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలుగుతుండడంతో సమస్యను పరిష్కరించేందుకు ఆర్‌యుబి పనులను త్వరిగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వాజ్‌పాయ్‌నగర్ రైల్వే గేటు వద్ద రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కొరకు రైల్వే అధికారులు రోడ్డు భవనల శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ ప్రతిపాదనలో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా అలైన్‌మెంట్ మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌మూర్తి, డిఈ రవీందర్, ఏఈ రంజిత్, , నాయకులు జగదీష్‌గౌడ్, బద్దం పరుశురాం, రావుల అంజయ్య, మురుగేష్, రాముయాదవ్, జీకే హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో ఇన్‌స్పెక్టర్ పూజలు



వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న దేవాలయం నిర్వాహకులు

**ఎల్.బి.నగర్, మార్చి 12 ప్రభాతవార్త:** కొత్తపేట న్యూమారుతినగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవాలయంలో చైతన్యపురి నూతన ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మంగళవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు ఇన్స్పెక్టర్కు ఆశీర్వచనం చేశారు. దేవాలయం నిర్వాహకులు ఇన్స్పెక్టర్ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మురళీధర్‌రావు, కె.మల్లేశం, ఎన్.కామేశ్వరరావు, పి.గోపాల కృష్ణమూర్తి, కె.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మోడితోనే దేశాభివృద్ధి సాధ్యం : బిజెపి



బిజెపి జెండాలను ఎగురవేస్తున్న జక్కిడి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు

**వనస్థలిపురం, మార్చి 12 ప్రభాతవార్త :** బిజెపి పిలుపుమేరకు మన మోడి మన కుటుంబం కార్యక్రమంలో భాగంగా వనస్థలిపురం షాపింగ్ కాంప్లెక్స్ లో బిజెపి సీనియర్ నాయకులు, రైల్వే బోర్డు సభ్యుడు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీలో రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు నాయిని శ్రీకాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధి మోడితోనే సాధ్యమనానరు. అన్ని వర్గాల ప్రజలు మోడి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి వైపు చూస్తున్నారని, రానున్న ఎన్నికలలో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కంచి ప్రభాకర్, దాసోజు దయాకర్‌చారి, శశిపాల్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, కిషన్, వంశీ, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘాన్ని కార్పొరేషన్‌లో చేర్చడం పట్ల సంఘం నేతల హర్షం

**నేరెడ్‌మెట్, మార్చి 12 ప్రభాతవార్త :** మున్నూరు కాపు సంఘాన్ని కార్పొరేషన్ లో చేర్చడం పట్ల మల్కాజిగిరి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గుండా నిరంజన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపుసంఘాన్ని కార్పొరేషన్‌లో చేర్చడం ఎన్నో ఏళ్ల కల అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మున్నూరు కాపు సంఘాన్ని కార్పొరేషన్‌లో చేరుస్తున్నారని ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘ ప్రజలు ఏకతాటిపై నిలబడి అభివృద్ధికి కృషి చేయాలని, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే దిశగా అడుగులు వేయాలని కోరారు.

## మహిళా సదస్సుకు తార్నాక నుంచి భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



సదస్సుకు బస్సులో వెళ్లుతున్న ఆదం సంతోష్‌కుమార్, జీడీ అమర్‌నాథ్

**తార్నాక, మార్చి 12 ప్రభాతవార్త :** సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ మహిళా సదస్సుకు తార్నాక డివిజన్ నుంచి కాంగ్రెస్ శ్రేణులు ఆర్టీసీబస్సులు, బైకులు, కార్లలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలోనకంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్, టీపీసీసీ కార్యదర్శి జీడీ అమర్‌నాథ్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు బ్రహ్మాజీ, శైలేందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.